Discover Islam

# Hijaab in Islam
(Telugu)

# ఇస్లాంలో హిజాబ్

మౌలానా వహీదుద్దీన్ ఖాన్



అనువాదం: ఎం.డి.అఖిల్ అలి

# Hijaab in Islam

(Telugu)

# ఇస్లాంలో హిజాబ్

## (ముసుగు)

-మౌలానా వహీదుద్దీన్ ఖాన్

అనువాదం:

**ఎం.డి. అఖిల్ అలి**

# Hijaab in Islam

(Telugu)

# హిజాబ్

(ముసుగు)

Telugu Translation by
**Mohammad Akhil Ali**
Contact:98488 20154
Mail:infoakhil1970@gmail.com

No prior permission is required from the publisher for translation of this book and publication of its translation into any language

**First Edition: 2022**
**Goodword Books**
1, Nizamuddin West Market
New Delhi - 110 013
email : info@goodwordbooks.com
printed in india
Published by :
**Goodword Books**
Hyder Manzil, G. Floor,
H.No. 12-2-717/1/31/8,
Sapthagiri Colony,
Pillar No. 84, Mehadipatnam,
Hyderabad - 500028
Ph : +91-7032641415, 9246294664
E-mail : hyd.goodword@gmail.com
**Contact : 9394003049, 9573522690**
see our complete catalogue at
Wed : www.goodwordbooks.com

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

# ఖురాన్ మరియు హదీసుల వెలుగులో హిజాబ్

ప్రముఖ తత్వవేత్త, సాంప్రదాయవాది అయిన ముహమ్మద్ నసీరుద్దీన్ అల్-అల్‌బానీ గారి విరచితమైన ''హిజాబ్ అల్-మర్అహ్, అల్‌ముస్లిమాహ్ ఫిల్ కితాబ్ వస్సున్నాహ్'' అనే ప్రామాణిక అరబిక్ పుస్తకం నుండి గ్రహించిన ఒక అధ్యాయమే ఈ కరపత్రము. ఇది ఈ రచయిత ద్వారా అనువదింపబడి, ప్రారంభంలో ''ఇస్లాం అండ్ ధి మోడ్రన్ ఏజ్''1 అనే త్రైమాసిక పత్రికలో ప్రచురింపబడింది.

కొన్ని అదనపు రచనలతో కూడిన మూడవ సంచిక నా ముందు ఉంది. అందులో ఖురాన్ మరియు హదీసుల వెలుగులో హిజాబ్ గురించి చర్చించినట్లు రచయిత చెబుతూ...

ఒక స్త్రీ ఖచ్చితంగా గోప్యంగా ఉంచుకోవలసిన తన శరీర అవయవాలలో ముఖము అనేది ఆవస్యకం కాదు. అయితే ఆ ముఖాన్ని కూడా గోప్యంగా ఉంచుకుంటే మంచిదే అని అంటారు. ''ముఖాన్ని కూడా గోప్యంగా

ఉంచాలి అనేది నిబంధన మాత్రం కాదు'' అనే వారితో ఈయన గారు కూడా ఏకీభవిస్తారు. అయితే ఈనాటి సమాజంలో ఉన్న కొందరు ఆకతాయిలతో రక్షింపబడటానికి ముఖాన్ని గోప్యంగా ఉంచటమే మేలు అనే వారితో కూడా ఏకీభవిస్తారు. తన ఈ వాదనకు బలం చేకూర్చే మరి కొంతమంది సాంప్రదాయవాదుల వాదనలను ఈ క్రింది పొందుపరిచారు.

ఆయిషా (రజిఅన్) వారు ఈ విధంగా సెలవిచ్చారు: ''ప్రవక్త ముహమ్మద్ వారు నిర్వహిస్తున్న ఫజర్ నమాజ్‌కి ముస్లిం స్త్రీలు ఒక బట్ట ముక్కను చుట్టుకొని వస్తుండేవారు, నమాజ్ తరువాత ఇంకా చీకటి ఉండగనే తిరిగి వెళ్ళిపోయేవారు. ఎందుకంటే వారు ఎవరో తెలియకుండా ఉండాలని''

ఈ పై ఆయిషా వారి ప్రవచనం ప్రకారం - ఆ స్త్రీల ముఖాలు గోప్యంగా ఉంచలేదు అని. ఒకవేళ వారు తమ ముఖాలను కప్పుకొని ఉంటే, అప్పుడు వారు గుర్తింపబడటం/తెలియబడటం అనే ప్రశ్నే తలెత్తలేదు. ఇక్కడ ''చీకటిగా ఉండటం వలన వారు గుర్తింపబడలేదు (అంటే వారు ఎవరో తెలియలేదు)'' అనే ఈ పదబంధం ద్వారా తెలుస్తున్న విషయం ఏమిటంటే, ఆ స్త్రీలు తమ ముఖాలను కప్పుకోలేదు అని. ఎందుకుంటే ముఖం కప్పుకోకుండా ఉంటేనే కదా వారు ఎవరో తెలిసేది.

ముహమ్మద్ నసీరుద్దీన్ అల్-అల్‌బానీ గారు, స్త్రీల చేతులు గోప్యంగా ఉండాలి అనే విషయంలో కూడా ఒక నిర్ణయానికి వస్తూ, ఈ క్రింది ఇబ్నె అబ్బాస్ గారి ప్రముఖ ఉల్లేఖనాన్ని ఉటింకించారు.

“ఒకసారి ప్రవక్త మహనీయులు (స.అ.సం) స్త్రీలను ఉద్దేశించి, వారిని తమ వస్తువులను దైవమార్గంలో దానం చేయమని అర్ధిస్తారు. అప్పుడు బిలాల్ ఇబ్నె రజా అనే ప్రవక్త శిష్యుడు ఒక దుప్పటిని పరిచారు. అప్పుడు ఆ స్త్రీలు తమతమ బంగారు ఆభరణాలను ఆ దుప్పటిలో వేస్తారు.” అలాగే రచయిత, ఇబ్నె హజ్మ్ గారి ఉల్లేఖనాన్ని కూడా ఊటంకిస్తూ... “ప్రవక్తవారి ఆధ్వర్యంలోనే ఇబ్నె అబ్బాస్ గారు ఆ స్త్రీల చేతులు చూసారు” అని. దీని ప్రకారం ఏవిధంగానైతే ముఖము కప్పుకోవలసిన అవసరంలేదో అదేవిధంగా చేతులు కూడా కప్పుకోవలసిన అవసరం లేదని అర్ధమౌతుంది. ఈ రెండు అవయవాలు తప్ప మిగిలిన ఇతర శరీర భాగాలు తప్పకుండా కప్పబడాలి అని.2

రచయిత ఇంకా రాస్తూ... ప్రస్తుతం మన సమాజంలో స్త్రీలు ఏవిధంగా తమ అలంకరణ విషయంలో హద్దులు దాటి సిగ్గూ-శరాన్ని విడిచి పెట్టేసారో చూసి నా హృదయం ద్రవించిపోతుంది. కాని అల్లాహ్ అనుమతించిన దానిని మనం నిషేధించటం దానికి పరిష్కారం కాదు.

అయన ఇంకా చెబుతూ... ఖురాన్‌గాని, హదీసుగాని, ప్రవక్త శిష్యులుగాని, తాబయీన్ (ప్రవక్త శిష్యుల శిష్యులు)గాని వారందరు కూడా చెప్పింది ఏమిటంటే, ఎప్పుడైతే ఒక స్త్రీ తన ఇంటి నుండి బయటకు వస్తుందో అప్పుడు ఆమె తన శరీర భాగాలను తప్పకుండా కప్పుకోవటం ఆమె విధి. కేవలం ముఖము మరియు చేతులు తప్ప.3 ముహమ్మద్ నసీరుద్దీన్ అల్-అల్‌బానీ గారి పరిశీలనల్లో ఈ క్రింది నిబంధనలు హిజాబ్ విషయంలో వర్తిస్తాయి.

1. మినహాయింపబడిన అవయవాలు తప్ప మొత్తం శరీర భాగాలు గోప్యంగా ఉంచాలి.

2. అలాగే ఇతరులను ఆకర్షించేలా ఉండే దుస్తులు ధరింకూడదు.

3. పారదర్శకంగా ( ) ఉండే దుస్తులు వేసుకోకూడదు.

4. దుస్తులు బిగువుగా ఉండి, శరీర భాగాల వంపులు కనబడే విధంగా ఉండకూడదు.

5. దుస్తులకు అత్తరు/సెంటు పూయకూడదు.

6. పురుషుల దుస్తుల వంటి దుస్తులు ధరించకూడదు.

7. అలాగే అవిశ్వాసుల దుస్తులవంటి దుస్తులు ధరించకూడదు.

8. ప్రాపంచిక దర్పం ప్రదర్శించే దుస్తులు కూడా ధరించకూడదు.4

ఈ హిజాబ్‌కు సంబంధించిన మొదటి నిబంధన ఖురాన్ గ్రంథం నుండి సేకరించబడింది.

> **“ప్రవక్తా! విశ్వసించిన మహిళలకు ఇలా చెప్పు, తమ చూపులను కాపాడుకోండి అని, తమ మర్మాంగాలను రక్షించుకోండి అని, తమ అలంకరణను ప్రదర్శించవద్దని - దానంతటఅదే కనిపించేది తప్ప - తమ వక్షఃస్థలాలను ఓణీ అంచులతో కప్పుకోవాలని, వారు తమ అలంకరణను వీరి ముందు తప్ప మరెవరి ముందూ ప్రదర్శించకూడదని: భర్త, తండ్రి, భర్తల తండ్రులు, తమ కుమారులు, భర్తల కుమారులు, అన్నదమ్ములు, అన్నదమ్ముల కుమారులు, అక్కా చెల్లెల కుమారులు, తమతో కలిసిమెలసి ఉండే స్త్రీలు, తమ స్త్రీ పురుష బానిసలు, వేరే ఏ ఉద్దేశ్యమూ లేని వారికింద పనిచేసే పురుష**

> సేవకులు. స్త్రీల గుప్త విషయాలను గురించి ఇంకా తెలియని బాలురు. తాము గుప్తంగా ఉంచిన తమ అలంకరణ ప్రజలకు తెలిసేలా వారు తమకాళ్లను నేలపై కొడుతూ నడవరాదని కూడా వారికి చెప్పు"5 **-24:31**

అలాగే మరొక వాక్యాన్ని జోడిస్తూ...

> "ప్రవక్తా! నీ భార్యలకూ, నీ కూతుళ్ళకూ, విశ్వాసుల యొక్క స్త్రీలకూ తమ దుప్పట్ల కొంగులను తమపై వ్రేలాడదీసుకోమని చెప్పు. వారు గుర్తింప బడటానికీ, వేధింపబడకుండా ఉండేందుకూ ఇది ఎంతో సముచితమైన పద్దతి. అల్లాహ్ క్షమించేవాడు, కరుణించేవాడూను"6 **-33:59**

ఈ 24:31వ వాక్యంలో 'తమ అలంకరణను దానంతట అదే కనబడేది తప్ప' అనే దాని అర్ధం, ముఖము మరియు చేతులు అని చెబుతూ, దానికి సాక్ష్యంగా ఒక హదీసును ఊటంకించారు.

ఖురాన్‌లోని 33వ అధ్యాయంలోని 59వ వాక్యం వెలుగులో అనేక హదీసులను అధ్యయనం చేసిన తరువాత రచయిత ఈ విధంగా రాస్తూ... అనేక ఖురాన్ వాక్యాల మరియు హదీసుల ఆధారంగా అలాగే షరియత్ ఆధారంగా ముఖాన్ని కప్పుకోవటం ఆహ్వానించదగిన విషయం అయినప్పటికీ ఆమెపై అది తప్పనిసరి మాత్రం కాదు. ముఖాన్ని గోప్యంగా ఉంచటం మంచి విషయమే అయినప్పటికీ అలా చేయకపోవటం మాత్రం ఎట్టిపరిస్థితులలోనూ నేరం మాత్రం కాదు.7

ముహమ్మద్ నసీరుద్దీన్ అల్-అల్‌బానీ గారి పరిశోధనల ఆధారంగా హిజాబ్ యొక్క రెండవ నిబంధన ఏమిటంటే, అది స్వతహాగా ఆకర్షణకు ఒక సాధనం కాకూడదు. అలాగే ఈ హిజాబ్ శృంగార వస్తువుగా కూడా మారకూడదు. ఖురాన్‌లో చెప్పినట్లు తబర్రుజ్‌గా మారకూడదు.

**ఇండ్లలో ఉండండి, మీ అందచందాలను ప్రదర్శించకండి. అజ్ఞాన కాలంలో ప్రదర్శించినట్లు. మీ ఆరాధనలు పాటించండి, బీదలకు సహాయం చేయండి. దైవానికి, దైవ ప్రవక్తకు విధేయత చూపండి. దేవుడు మీ నుండి అపరిశుద్ధతను దూరం చెయ్యాలనే అభిలషిస్తున్నాడు. ఇంకా మీకు పరిశుద్ధులుగా చేయదలచు కున్నాడు.8 -33:33**

రచయిత ప్రకారం ఈ ఖురాన్ వాక్యం యొక్క ఉద్దేశ్యం ఏమిటంటే, ఒక స్త్రీ తన అందచందాలను, తన ఆకర్షణను మగవారి సహజ కోరికలను రెచ్చగొట్టే విధంగా అలంకరించుకోకూడదు. వాస్తవానికి గౌన్ (జిల్‌బాబ్) యొక్క ఉద్దేశ్యమే అటువంటి ఆకర్షణలను దాచటానికే ఉన్నప్పటికీ స్వయంగా ఈ గౌనే చివరకు ఆకర్షణకు సాధనంగా మారిపోయింది.9

ఇంకా ఆయన చెబుతూ... ఇస్లాంలో స్త్రీల ఆకర్షణను ప్రదర్శించటం అనేది గ్రంథంలో ఏవిధంగా బహుదైవారాధనను, వ్యభిచారాన్ని, దొంగతనాన్ని నిషేధించటం జరిగిందో అటువంటి నిషేధమే ఈ స్త్రీల ఆకర్షణీయమైన ప్రదర్శనను కూడా నిషేధించటం జరిగింది. తన వాదనకు బలం చేకూర్చే అనేకమైన హదీసులను కూడా రచయిత సేకరించారు.

రచయిత ప్రకారం హిజాబ్ యొక్క మూడవ నిబంధన ఏమిటంటే, స్త్రీ ధరించే దుస్తులు పలుచనివి అయి ఉండకూడదు. ఎందుకంటే, పలుచని దుస్తులు శరీర అవయవాలను సంపూర్ణంగా మరుగును ఇవ్వజాలవు. ఈ విధమైన పలుచని దుస్తులు ధరించడం ద్వారా లోపలి అవయవాలు స్పష్టంగా బయటకు కనబడటం వలన స్త్రీల అందచందాలు బయటపడి మగవారి తుంటరి చేష్టలకు గురిఅయ్యే ప్రమాదం అధికంగా ఉంది.10 ప్రవక్తవారి అనేక ప్రవచనాలలో ఒక దానిని ఈ క్రింది ఉటంకించటం జరిగింది.

*"చివరి దినాలలో (అంటే ప్రళయానికి ముందు) నా అనుచర సంఘంలో నగ్నంగా లేదా అర్ధనగ్నంగా ఉంటారు వారు దుస్తులు ధరించి ఉన్నప్పటికీ"*

రచయిత ప్రకారం నాలుగవ నిబంధన ఏమిటంటే, దుస్తులు వదులుగా ఉండాలి అనేది. అలాగే ఈ విషయానికి సంబంధించి రచయిత తన వాదనకు బలం చేకూర్చే ప్రవక్తవారి అనేక ప్రవచనాలను ఉటంకించారు. ఒకసారి మరణించిన ఒక స్త్రీ యొక్క శవాన్ని ఒక రకమైన వస్త్రంతో కప్పి తీసుకొని రావటం జరిగింది. ఆ శవం స్త్రీది అని తెలియటానికి. దానికి ప్రవక్తవారి కుమార్తె హజ్రత్ ఫాతిమా గారు అభ్యంతరం చేస్తారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రచయిత ఆవేదన చెందుతూ "స్వతహాగా మీరే చూడండి, ప్రవక్తవారి గారాల కూతురు ఏ విధంగా కేవలం చనిపోయిన స్త్రీ యొక్క శవాన్ని కప్పటానికే చాలీచాలని, సంస్కారహీనమైన వస్త్రాన్ని ఉపయోగిస్తే అసహ్యించుకున్నప్పుడు, అలాంటిది బ్రతికే ఉన్న

ఒక స్త్రీ యొక్క శరీరానికి ఇటువంటి చాలీచాలని, బిగువైన వస్త్రాలు ఎంత అసహ్యంగా ఉంటాయో!"11 అని.

హిజాబ్ విషయంలో ఐదవ నిబంధన ఏమిటంటే, స్త్రీల దుస్తులు అత్తరు లేదా సెంటును పూసుకోకూడదు (బయటకు వెళ్ళినప్పుడు). స్త్రీలు బయటకు వెళ్ళినప్పుడు సువాసనలు పూసుకోకూడదని చాలా ప్రవచనాలు ఉన్నాయి. దానికి సంబంధించి నాలుగు ప్రవచనాలు చెప్పిన తరువాత రచయిత రాస్తూ... "ఇబ్నె దఖీఖ్ అల్-ఇద్ ఈ విధంగా రాసారు. ఈ హదీసులో అత్తరు/సెంటు పూసుకున్న ఒక స్త్రీ మసీదుకు వెళ్ళటం నిషేధించ బడింది. ఎందుకంటే ఒక మగవానిలో ఉండే సహజ ఉద్రేకాన్ని పెంచుతుంది కాబట్టి. ఎప్పుడైతే ఒక స్త్రీ మసీదుకు వెళ్ళినప్పుడు సువాసన పూసుకోవటం నిషేధమో, అలాంటప్పుడు షాపింగ్‌లకు, మరే ఇతర ప్రదేశాలకు వెళ్ళినప్పుడు సువాసనలు పూసుకోవటం మరింత పాపం అవుతుంది. అల్ హైతామి రాస్తూ... అలంకరణాభరణాలను, సువాసనల్ని ధరించి/పూసుకొని బయటకు వెళ్ళటం ఒక పెద్ద నేరం, ఒకవేళ ఆమె భర్త అనుమతించినా సరే.12

హిజాబ్ విషయంలో ఆరవ నిబంధన ఏమిటంటే, స్త్రీ, మగవారు ధరించేటు వంటి దుస్తులను ధరించకూడదు. దానికి సంబంధించి ఆయన ఒక ప్రవచనాన్ని ఉదాహరించారు.

> *"ప్రవక్తవారు, పురుషులు స్త్రీలను అలాగే స్త్రీలు పురుషులను అనుకరించటాన్ని వారించారు"* 13

దీని ఆధారంగా రచయిత చెప్పేది ఏమిటంటే, 'ఏ దుస్తులైతే మగవారు ధరించేవిగా ఉంటాయో వాటిని స్త్రీలు ధరించకూడదు. ఒకవేళ అవి ఆమెకు సంపూర్ణంగా మరుగును కల్గిస్తున్నప్పటికీ' అని.14

హిజాబ్‌కు సంబంధించి ఇక ఏడవ నిబంధన ఏమిటంటే, ఏ దుస్తులైతే అవిశ్వాసులు ధరిస్తున్నారో, అటువంటి దుస్తులు విశ్వాసులైన స్త్రీలు ధరించకూడదు అని. ముహమ్మద్ నసీరుద్దీన్ అల్-అల్‌బానీ చెప్పేది ఏమిటంటే, 'ఏ ఆరాధనలు, పండుగలు, వస్త్రాధారణ అవిశ్వాసులు కలిగి ఉన్నారో, వాటిని విశ్వాసులు తిరస్కరించాలి.15 ఈ విషయం ఖురాన్‌లో సంక్షిప్తంగా ఉంటే, హదీసులలో విస్తారంగా ఉంది. "దీనికి పూర్వం ఎవరికైతే మేము గ్రంధాన్ని ఇచ్చామో వారిమాదిరిగా మీరు ఉండకండి..."16 అనే ఖురాన్ వాక్యం ఆధారంగా తన వాదనను బలపర్చారు. ఇంకా రచయిత ఇబ్నె తైమియా మరియు ఇబ్నె ఖతార్‌లను ఉటంకిస్తూ, అవిశ్వాసులను అనుకరించటం ఇస్లాంలో అనుమతి లేదు' అని.

అలాగే ప్రవక్త వారి ప్రవచనాలను ఉటంకిస్తూ, వేటినైతే ప్రవక్తవారు నిషేధించారో వాటిలో, ఒక విశ్వాసి, అవిశ్వాసుల ఆరాధనలను, దహన క్రియల సందర్భంగా చేసే ప్రార్ధనలను, వారి బలిదానాల విధానాలను, వారి ఆహారాన్ని, వారి వస్త్రాధారణను, వారి ఆచార వ్యవహారాలను అనుకరించకూడదు అని.17

హిజాబ్‌కు సంబంధించిన ఎనిమిదవ నిబంధన ఏమిటంటే, స్త్రీల వస్త్రాధారణ ప్రాపంచిక దర్పం ప్రదర్శించే విధంగా ఉండకూడదు అని.

దానికి సంబంధించి ఈ క్రింది హదీసు చూడండి.

*"ఎవరైతే ఈ లోకంలో దర్పం/బడాయిని ప్రదర్శించేలా ఉండే దుస్తులను ధరిస్తారో వారు పరలోకంలో అవమానకరమైన దుస్తులను ధరించవలసి ఉంటుంది."* 18

చివరిగా రచయిత చెప్పిన విషయం ఏమిటంటే - "స్త్రీ తన ముఖాన్ని చేతులను తప్ప, ఇతర మొత్తం శరీర భాగాలను కప్పి ఉంచుకోవాలి. అవి స్వతహాగా ఇతరులను ఆకర్షించే విధంగా ఉండకూడదు. అలాగే అవి పలుచనివిగా, బిగువుగా కూడా ఉండకూడదు. శరీరానికి అతి సౌందర్యాన్ని తెచ్చిపెట్టేవిగా కూడా ఉండకూడదు. అలాగే దుస్తులకు సెంటు/అత్తరు వంటి సువాసనలు పూసుకొనకూడదు. ఇంకా మగవారి లాంటి దుస్తులు గాని, అవిశ్వాస స్త్రీలు ధరించేటువంటి దుస్తులుగాని ధరించకూడదు. అలాగే దర్పాన్ని ప్రదర్శించేవి కూడా కాకూడదు."19

*అనువాదకుని అభిప్రాయాలు:-* (నోట్: తెలుగు అనువాదకుని అభిప్రాయాలు మాత్రం కాదు)

**"ప్రవక్తా! విశ్వసించిన మహిళలకు ఇలా చెప్పు, తమ చూపులను కాపాడుకోండని, తమమర్మాంగాలను రక్షించుకోండని, తమ అలంకరణను ప్రదర్శించవద్దని - దానంతటఅదే కనిపించేది తప్ప..."20 -24:31**

ఈ వాక్యంలో ''దానంతట అదే కనిపించేది తప్ప'' అంటే అర్థం, కనబడటానికి అనుమతించిన అవయవాలు అని. దాని విషయంలో తత్వ వేత్తలు, వ్యాఖ్యానకర్తలు రెండు అభిప్రాయాలను కలిగిఉన్నారు. ఈ రెండు అభిప్రాయాలు కూడా సౌందర్యం అనేది రెండు విధాలుగా ఉంటుంది అనే ఆంశంపై ఆధారపడి ఉన్నాయి. ఒక సౌందర్యం సహజమైనది (పుట్టుకతో వచ్చేది) మరొకటిది కృత్రిమమైనది (ఇది మేకప్ మొ॥ వాటి ద్వారా వచ్చేది) ఇందులో ఒక వర్గంవారి అభిప్రాయం ప్రకారం సౌందర్యం అనే పదం పైన చెప్పిన రెండు విధాల సౌందర్యాలకు వర్తిస్తుంది అనేది. రెండవ వర్గం అభిప్రాయం ప్రకారం కృత్రిమమైన అలంకరణ గురించే పైన ఖురాన్‌లో చెప్పిన వాక్యంలో ఉంది అనేది.

ఇబ్నె మసూద్, హసన్, ఇబ్నె సిరిన్, ఇంకా అబుల్ జవ్జా ఈ వాక్యాన్ని వ్యాఖ్యానిస్తూ, ఇది దుస్తుల, ఆభరణాల అలంకరణాయుతమైన సౌందర్యం గురించి చెప్పిన విషయమే అని చెబుతూ, ఎప్పుడైతే స్త్రీ బయటకు వెళ్తుందో అప్పుడు వాటిని బహిరంగంగా ప్రదర్శించకూడదు అని. ఒకవేళ యాదృచ్చికంగా ఏదైనా భాగం బహిర్గతమైపోయినా అది నేరం కాదు అని. ఉదా:- బలమైన గాలులు వీచినప్పుడు అలా జరగటం సహజం. అటువంటి సందర్భాలలో అలా జరిగితే అది నేరం కాదు అని.

అబ్దుల్లాహ్ ఇబ్నె అబ్బాస్, అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్, అతా, ఇక్రమా, సైద్ ఇబ్నె జుబేర్, అబూ అష్-షతా, దహ్హాక్, ఇబ్రాహీం వఖీ మొ॥ వారి ఆధారంగా ''దానికదే కనిపించేది తప్ప'' అనే వాక్య భాగానికి అర్థం ఏమిటంటే, ''ముఖము మరియు చేతుల మినహాయింపు'' అని.

ఈ వ్యాఖ్యానం అబూదావూద్ గారు తన సునన్ అనే ప్రవక్తవారి ప్రవచనం ఆధారంగా చేసినది.

*"ఒకసారి అస్మాబిన్త్ అబూబకర్ (అబూబకర్ గారి కుమార్తె అస్మా గారు) ఒక పలుచని వస్త్రం ధరించి వచ్చారు. అప్పుడు ప్రవక్తవారు తన ముఖాన్ని త్రిప్పుకొని, 'అస్మా! పుష్పావతి అయిన ఏ స్త్రీకి కూడా ఇటువంటి పలుచని బట్టలు ధరించి, తన శరీర అవయవాలను ప్రదర్శించటం సమంజసమైన విషయం కాదు. కేవలం ముఖము మరియు చేతులు తప్ప'' అని తన ముఖాన్ని, చేతులను చూపించారు.21*

దీని ఆధారంగానే రెండు అభిప్రాయాల వర్గాలు ఉద్భవించాయి. హనఫీ మరియు మాలికి వర్గాలవారు ముఖము మరియు చేతులు గోప్యంగా ఉంచకూడదు అంటే, ఇమాం షాఫీ మరియు ఇమాం హంబలీ వర్గాల అనుచరులు స్త్రీ తన సమస్త అవయవాలను గోప్యంగా ఉంచుకోవాలి అని అంటారు. వీరి ప్రకారం - సహజమైన (పుట్టుకతో వచ్చిన) సౌందర్యం మరియు కృత్రిమమైన (మేకప్ ద్వారా వచ్చిన) సౌందర్యం రెండు కూడా సంపూర్ణంగా కప్పబడాలి అనేది. బయటకు వెళ్ళినప్పుడు తన శరీరంలోని ఏ భాగాన్నైనా ప్రదర్శించటం స్త్రీకి నిషేధించబడింది. దానంతట అదే యాదృచ్ఛికంగా బహిర్గతమైపోయేది తప్ప. అప్పుడు ఏమీ పర్వాలేదు. కాబట్టి అనవసరంగా ముఖాన్ని, చేతులను ప్రదర్శించటం నిషేధించ బడింది- అనేది వీరి వాదన.22

ఖురాన్ యొక్క ఈ వాక్యానికి సంబంధించి, మౌలానా షబ్బీర్ అహ్మద్ ఉస్మానీ గారు ఈ క్రింది వ్యాఖ్యానాన్ని ఇస్తున్నారు.

ఈ రచయితకి, సౌందర్యము/అందము అనే దానికి అలంకరణ అనే నిర్వచనం అతి దగ్గరైన మరియు సరియైన నిర్వచనం అయిఉంది. అలంకరణ అనే పదం అన్నిరకాల సౌందర్యాలను - అవి సహజమైనవి అయినా లేక కృత్రిమమైనవి అయినా సరే - అలాగే పుట్టుకతో వచ్చిన అందమైనా లేక అందమైన దుస్తులు ధరించగా మేకప్ అయిన తరువాత వచ్చిన అందమైనా సరే, వాటన్నింటినీ కలుపుకుంటుంది. ఒక విధంగా చెప్పాలంటే, ఒక స్త్రీ తన అందచందాలను ఎవరి ముందు కూడా ప్రదర్శించ కూడదు. అలా చేయటం షరియత్ ప్రకారం నిషిద్ధం. ఒకవేళ ఎవరైనా ఒక స్త్రీ తన ఆధీనంలో లేకపోవటం వలనగాని, లేక బలవంతం వలనగాని, తన శరీర భాగాలను గోప్యంగా ఉంచుకొనలేకపోతే అప్పుడు ఆమే నేరస్తురాలు కాజాలదు. (కొంటె వేషాలు వేసినట్లు కాదు)

ఈ హదీసు మరియు ప్రవక్త అనుచరుల ఉల్లేఖనాల ద్వారా తెలుస్తున్న విషయం ఏమిటంటే, స్త్రీ యొక్క ముఖము మరియు చేతులు గోప్యంగా ఉంచుకోవటం నుండి మినహాయించబడినాయి. ఎందుకంటే వారికి తమ దైనందిన జీవితంలో తమ పనులు చూసుకోవటం, అలాగే ధార్మిక క్రతువులు ఆచరించటానికి ఇబ్బంది కరంగా ఉంటుంది కాబట్టి. ఒకవేళ వాటిని గోప్యంగా ఉంచవలసిందే అని బలవంతం చేస్తే, అప్పుడు వారిని చాలా ఇబ్బందులకు గురిచేసి వారి దైనందిన పనులను మనం ఆటంక పరచినట్లే.

తాత్వికులు స్త్రీల పాదాలను కూడా గోప్యత నుండి మినహాయించారు. అనివార్య సందర్భాలలోనైతే ఖచ్చితంగా గోప్యత నుండి మినహాయింపు ఉంది. ఈ విషయం చాలా స్పష్టంగా అర్ధం చేసుకోవలసిన అవసరం ఉంది. అలాంటప్పుడు మగవారు తమ చూపులను తమ ఆధీనంలో ఉంచుకొని వారిపై తమ చూపులు పడకుండా చూసుకోవాలి. బహుశా స్త్రీల ముఖాలు, చేతులు గోప్యంగా ఉంచటం నుండి మినహాయింపు ఇవ్వటానికి ముందే మగవారు, తాము తదేకపు చూపులను చూడకుండా అలాగే వినయంగా ఉండమని ఆదేశించబడ్డారు. తమ శరీర భాగాలను గోప్యంగా ఉంచుకోవటం నుండి మినహాయించడం అంటే ఇతరులు (మగవారు) వారి శరీరాలను తదేకంగా చూడటానికి అనుమతి (లైసెన్సు) ఇచ్చినట్లు కాదు దాని అర్ధం.23

*ప్రయోగాత్మక ధృవీకరణ:-*

అభివృద్ధి చెందిన దేశాలలో కుటుంబాలలో అన్ని సమస్యలలోకెల్ల విడాకులు అనేది అతి పెద్ద సమస్యగా మారింది. వాస్తవం ఏమిటంటే, ఈ దేశాలలో చాలా వివాహాలు విడాకులతో ముగుస్తున్నాయి. తద్వారా కుటుంబ జీవితాలు సర్వనాశనం అయిపోయి, పిల్లలు తల్లిదండ్రుల ప్రేమకు, వారి ఆలనాపాలనకు దూరమైపోతున్నారు తల్లిదండ్రులు బ్రతికి ఉండగానే. గతంలో అయితే తల్లిదండ్రులు చనిపోతేనే పిల్లలు అనాధలుగా మారేవారు. కాని ఇప్పుడు తల్లిదండ్రులు బ్రతికి ఉండి కూడా పిల్లల బ్రతుకులు ఛిద్రం అయిపోతున్నాయి. వారు దిక్కులేని వారుగా, సమాజంలో కలుపు మొక్కలుగా పెరుగుతూ నేరస్తులుగా మారిపోతున్నారు. ఈ విధంగా కుటుంబాలు చిన్నాభిన్నమైన కారణంగా

బాల నేరస్తుల సంఖ్య పెరుగుతూ పోతుంది.

గతంలో విడాకులు అనేవి సాధారణమైన విషయంగా ఉండెడిది కాదు. అటువంటిది ఇప్పుడు ఈ విడాకుల నిష్పత్తి ఎలా పెరిగిపోయింది? దీనికి కారణం ఏమిటంటే, విచ్చలవిడితనం. ధార్మిక భాషలో చెప్పాలంటే నియమ-నిబంధనలు లేని సమాజం అని అర్థం. ఈ విధమైన జీవన విధానంలో నైతిక విలువలు నశించి, స్త్రీ పురుషులు సముద్రములో చేపల వలే కలిసిపోయి జీవించటమే. ఇటువంటి సమాజాలలో ఇటువంటి జీవన విధానాలను అనుమతించక తప్పదు. ఒకరిపై ఒకరికి విశ్వాసాలు ఉంటే మార్పు సంభవిస్తుంది. విచ్చలవిడితనం లేని సమాజంలో -ఎక్కడైతే స్త్రీ పురుషులు చెట్టాపట్టాలు వేసుకొని తిరగటం ఉండదో- ఒక పురుషుడు కేవలం తన భార్యతోనే సంబంధం కలిగి ఉంటాడో, అతడు క్రొత్త ముఖాలను చూడటానికి ఆస్కారం ఉండదు. (అంటే అక్రమ సంబంధాలు ఉండవు) కాని విచ్చలవిడి సమాజంలోనైతే ఒకదానిని మించి మరొక దానిని ప్రతిరోజూ ఒక క్రొత్త ముఖాన్ని చూస్తూ ఉంటాడు. ఈ విధంగా పాత ముఖాన్ని వదిలించుకుని, మరింత ఆకర్షణీయంగా ఉన్న మరో క్రొత్త ముఖాన్ని చూడాలని తపిస్తూ ఉంటాడు. పాశ్చాత్త దేశాలలో జరుగుతున్నది ఏమిటంటే, వివాహం అయిన తరువాత కొద్ది రోజులు దాంపత్య జీవితం గడిపి, ఏదైనా మరొక క్రొత్త ముఖాన్ని చూస్తే, వారు విడాకులు తీసుకొని ఆ క్రొత్త ముఖంతో జీవితాన్ని ప్రారంభించాలని భావిస్తారు. ఈ విషయాన్ని ఎన్సైక్లోపీడియా-బ్రిటానికా చాలా స్పష్టంగానే ప్రకటించింది. ఈ పాశ్చాత్త సమాజంలో రోజురోజుకూ పెరుగుతున్న విడాకుల శాతాన్ని వివరిస్తున్న విషయాన్ని ఈ క్రింది గమనించగలరు.

నటీనటులు, రచయితలు, ఇంకా ఇతర వర్గాల వారు అక్రమ సంబంధాలు కలిగి ఉండటం వలన విడాకుల సమస్య దినదినాభివృద్ధి చెందుతుంది.24 ఈ పాశ్చాత్త నివేదికల ఆధారంగా తెలుస్తున్న విషయం ఏమిటంటే, విడాకుల శాతం పెరగటానికి కారణం నిరంతర (అక్రమ) సంబంధాలే. ఈ విధమైన పోకడకు గల కారణం సమాజంలో విపరీతమైన హద్దులు లేని స్వేచ్ఛతో అక్రమ సంబంధాలు కలిగి ఉండటం, తద్వారా వైవాహిక జీవితాలు అల్లకల్లోలమై అస్థిరత్వానికి గురౌతున్నాయి. ఎక్కడైతే స్త్రీ పురుషుల మధ్య హద్దులు ఉండి, విచ్చలవిడి తనం ఉండదో, ఆ సమాజంలో వైవాహిక జీవితం సుస్థిరంగా ఉంటుంది. విపరీతమైన స్వేచ్ఛ వలన వైవాహిక జీవితం అస్తవ్యస్తానికి గురై, విడాకులతో ముగుస్తుంది.

సమాజంతో విపరీతమైన స్వేచ్ఛను నిషేధించగలిగితే, నియమ నిబంధనలతో కూడిన సమాజం ఎంత సమంజసమైన సమాజమో మనకు ప్రయోగాత్మక ధృవీకరణల ద్వారా తెలుస్తుంది. ఈ నియమ నిబంధనల వలన విపరీతంగా జరుగుతున్న విడాకుల సమస్య కూడా నిరోధించ బడుతుంది. ఈ నిబంధనలు గనుక లేకపోయినట్లైతే కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమై సమాజంలో సాంఘీక నేరాలు పెచ్చరిల్లుతాయి. ఒకవేళ నియమ నిబంధనలు ఉంటే, కుటుంబ సంబంధాలు బలపడి, మానవ సమాజానికి అనేక విధాలుగా లాభాలను కలుగజేస్తుంది.

సమాప్తం!

❄

# MAULANA WAHIDUDDIN KHAN

## English Books Free Download

## CPS INTERNATIONAL

Presenting Islam Relevant to the Modern Age

WEBSITE: WWW.CPSGLOBAL.ORG

CONTACT US AT: INFO@GLOBAL.ORG


## DISCOVER GOD

By Contemplating on His Creation

NAME OF BOOK

1. DISCOVERING GOD
2. REALIZATION OF GOD
3. ATTRIBUTES OF GOD
4. MAN AND GOD
5. REMEMBERANCE OF GOD
6. IN SEARCH OF GOD
7. GOD-ORIENTED LIFE
8. THE CONCEPT OF GOD
9. THE WAY TO FIND GOD

## RELIGION AND SCIENCE

Rational Interpretation of Religion

NAME OF BOOK

1. GOD ARISES
2. RELIGION AND SCIENCE
3. ISLAM: THE VOICE OF HUMAN NATURE
4. ISLAM AS IT IS
5. THE VISION OF ISLAM
6. DISCOVER ISLAM

## SEARCH FOR TRUTH

Creation Plan of God

NAME OF BOOK

1. THE PURPOSE OF CREATION
2. REFLECTIONS OF LIFE AND DEATH
3. THE FINAL JOURNEY
4. LIFE, DEATH AND BEYOND
5. SEARCH FOR TRUTH
6. MAN KNOW THYSELF
7. THE REALITY OF LIFE
8. THE PURPOSE OF LIFE
9. THE CREATION PLAN OF GOD
10. GOD AND LIFE HEREAFTER

## ISLAMIC SPIRITUALITY

Developing a Paradisiacal Personality

NAME OF BOOK

1. TAZKIYAH: PURIFICATION OF THE SOUL
2. LEADING A SPIRITUAL LIFE
3. SPIRITUALITY IN ISLAM

## WISDOM OF LIFE

Living in Hope and Positivity

NAME OF BOOK

1. LIVING IN HOPE: OPPORTUNITIES AMIDST PROBLEMS
2. THE SECRET OF SUCCESS
3. THE MORAL VISION

## THE QURAN

God's Preserved Guidebook for Man

NAME OF BOOK

1. THE QURAN TRANSLATION (IN 30 LNG)
2. QURAN COMMENTARY
3. DISCOVERING THE QURAN
4. THE QURAN: AN ABIDING WONDER
5. THE QURAN FOR ALL HUMANITY
6. QURANIC WISDOM
7. QURAN POCKET GUIDE
8. THE GOOD LIFE
9. A TREASURY OF THE QURAN

## APPLICATION OF PROPHETIC MODEL

Guidance for All Mankind

NAME OF BOOK

1. 100 PRINCIPLES FOR PURPOSEFUL LIVING
2. MUHAMMAD: A PROPHET FOR ALL HUMANITY
3. THE PROPHET MUHAMMAD: A SIMPLE GUIDE TO HIS LIFE
4. AN ISLAMIC TREASURY OF VIRTUES
5. MUHAMMED: THE IDEAL CHARACTER
6. WORDS OFTHE PROPHET MUHAMMAD
7. THE PROPHET MUHAMMAD POCKET GUIDE

## REDISCOVER ISLAM

Differentiate between Islam and Muslims

NAME OF BOOK

1. ISLAM REDISCOVERED
2. WHAT IS ISLAM?
3. A SIMPLE INTRODUCTION TO ISLAM
4. INTRODUCING ISLAM
5. PRINCIPLES OF ISLAM
6. THE TEACHINGS OF ISLAM
7. ISLAM AND SULTAN
8. THE MAN ISLAM BUILDS
9. SPIRIT OF RAMADAN
10. RAMADAN: A MONTH OF PURIFICATION

## ISLAM AND THE MODERN AGE

Interpretation of Islam in Contemporary Style

NAME OF BOOK

1. THE ROLE OF ULAMA INTHE MODERN AGE
2. ISLAM: THE CREATOR OF THE MODERN AGE
3. THE SEEKER'S GUIDE
4. SIMPLE WISDOM
5. ISLAM AND THE MODERN MAN
6. ISLAM IN HISTORY
7. THE REVOLUTIONARY ROLE OF ISLAM
8. ISLAM STANDS THE TEST OF HISTORY
9. THE SHARIAH AND ITS APPLICATION

## TRUE FACE OF ISLAM

Religion of Peace

NAME OF BOOK

1. THE CONCEPT OF JIHAD IN ISLAM
2. THE POLITICAL INTERPRETATION OF ISLAM
3. THE TRUE JIHAD
4. ISLAM AND HUMAN WELFARE
5. TABLIGH MOVEMENT
6. ISLAM POCKET GUIDE
7. ISLAMIC FUNDAMENTALISM

## WOMEN IN ISLAM

Builders of Humanity

NAME OF BOOK

1. WOMAN BETWEEN ISLAM AND WESTERN SOCIETY
2. WOMAN IN ISLAMIC SHARIAH
3. THE SECRET OF A SUCCESSFUL FAMILY LIFE
4. POLYGAMY AND ISLAM
5. CONCERNING DIVORCE
6. HIJAB IN ISLAM

## PEACE IN ISLAM

Peace for the Sake of Peace

NAME OF BOOK

1. THE IDEOLOGY OF PEACE
2. ISLAM AND PEACE
3. ISLAM AND WORLD PEACE
4. THE DAWN OVER KASHMIR
5. PEACE IN KASHMIR
6. HOW TO ESTABLISH PEACE IN THE HOLY LAND
7. THE AGE OF PEACE
8. NON-VIOLENCE AND ISLAM
9. MANIFESTO OF PEACE

## INTERFAITH DIALOGUE

For Mutual Learning and Peace-Building

NAME OF BOOK

1. NON-VIOLENCE AND PEACE-BUILDING IN ISLAM
2. MANIFESTO OF PEACE
3. UNIFORM CIVIL CODE

## THE ALARM OF DOOMSDAY

The Beginning of the End of Human History

NAME OF BOOK

1. INTERPRETATION OF HUMAN HISTORY
2. PARADISE: THE FINAL PHASE OF THE HUMAN CIVILIZATION
3. GLOBAL WARMING: THE DIVINE WARNING OF DOOMSDAY

## CALL TO GOD

Conveying the Divine Message to All

NAME OF BOOK

1. THE CALL OF THE QURAN
2. RE-PLANNING OF THE ISLAMIC MISSION IN MODERN TIMES
3. THE PROPHETIC ROLE OF NOAH
4. DAWAH MADE SIMPLE
5. DAWAH: THE MISSION OF THE MUSLIM UMMAH
6. CALLING PEOPLE TO GOD
7. ISLAMIC ACTIVISM
8. THE GARDEN OF PARADISE
9. THE ROAD TO PARADISE

## ISLAM

God-Centered Religion

NAME OF BOOK

1. DOES GOD EXIST?
2. THE DISCOVERY OF GOD
3. MAN DOES NOT STAND ALONE
4. MAN AND GOD
5. DOES THE WORLD OF THE HEREAFTER EXIST?
6. THE DESTINATION OF MAN
7. THE IDEOLOGY OF LIFE
8. THE CREATION PLAN OF GOD


## ISLAM

God-Centered Religion

NAME OF BOOK


1. GOD-ORIENTED LIFE
2. THE IDEOLOGY OF PEACE
3. THE ROOT CAUSE OF TERRORISM AND ITS SOLUTION
4. PEACE IN ISLAM
5. PEACE IN THE QURAN
6. THE IDEOLOGY OF SPIRITUALITY
7. TAZKIYAH: PURIFICATION OF THE SOUL
8. KASHMIR: AN INTRODUCTION TO PARADISE


## ISLAM

God-Centered Religion

NAME OF BOOK


1. GLOBAL WARMING OR DIVINE WARNING
2. THE CRISIS OF MUSLIMS
3. ABOUT THE QURAN
4. ABOUT THE HADITH
5. THE SPIRIT OF SALAT
6. RAMADAN: THE MONTH OF FASTING
7. ZAKAT: THE PRESCRIBED CHARITY
8. HAJJ: THE PILGRIMAGE TO MAKKAH

## LIST OF ENGLISH LEAFLETS

1. About the Hadith
2. About the Quran
3. Does God Exist?
4. Does the World of the Hereafter Exist?
5. Global Warming or Divine Warning
6. God-Oriented Life
7. Hajj: The Pilgrimage to Makkah
8. Kashmir: An Introduction to Paradise
9. Man and God
10. Man Does Not Stand Alone
11. Peace in Islam
12. Peace in the Quran
13. Ramadan: The Month of Fasting
14. Tazkiyah: Purification of the Soul
15. The Creation Plan of God
16. The Crisis of Muslims
17. The Destination of Man
18. The Discovery of God
19. The Ideology of Life
20. The Ideology of Peace
21. The Ideology of Spirituality
22. The Root Cause of Terrorism and Its Solution
23. The Spirit of Salat
24. Zakat: The Prescribed Charity